సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
సోమవారం 11, నవంబర్ 2024 పేజీలు - 8



# ఎన్యుమరేటర్‌కు తన కుటుంబ వివరాలను తెలియజేసిన కలెక్టర్

ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో

సామాజిక, ఆర్థిక ,విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ఆదివారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తన కుటుంబ వివరాలను ఎన్యుమరేటర్‌కు తెలియజేశారు. సమగ్ర కుటుంబ సర్వే సందర్భంగా వివరాల నమోదుకై ఎన్యుమరేటర్ జిల్లా కలెక్టర్ ఇంటికి రాగా, జిల్లా కలెక్టర్ తన కుటుంబ పూర్తి వివరాలను ఆధారాలతో సహా ఎన్యుమరేటర్ కు తెలిపారు. నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్ తదితరులు ఉన్నారు.

# సమగ్ర సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

## యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం పోచంపల్లి మున్సిపాలిటీలోని నారాయణగిరి, రేవనపల్లి, మండల పరిధిలోని జూలూరు, పెద్దగూడెం, జగత్ పల్లి, భీమనపల్లి, శివారెడ్డిగూడెం, ఇంద్రియాల గ్రామాలలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను తీరును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సమగ్ర కుటుంబ సర్వే ఫారం లోని ప్రతి ప్రశ్నకు తప్పనిసరిగా సమాధానం ఉండాలని, పూర్తి అవగాహన చేసుకుని ఫారం నింపాలని అధికారులకు సూచించారు. సమగ్ర ఇంటింటి సర్వేలో ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను పక్కాగా నమోదు చేయాలని అన్నారు. సర్వే నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని, ప్రజల నుండి వచ్చిన సందేహాలను నివృత్తి చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యుమరేటర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. సర్వే కొరకు 56 అంశాలు ఉన్నాయని ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారం సేకరణతో నమోదులు చేయాలన్నారు. విధులలో అధికారులు ఎలాంటి అలసత్వం వహించకుండా సర్వేని కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మహేందర్ రెడ్డి, ఆర్ఐ వెంకట్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలి

## జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి

ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో



18 సంవత్సరాలు పూర్తయి అర్హత ఉన్న ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి బిఎల్ఓలను ఆదేశించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ఈనెల 9,10 తేదీలలో నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రచార కార్యక్రమం సందర్భంగా ఆదివారం ఆమె దామరచర్ల మండలం, వాడపల్లిలో ఓటరూ జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఇప్పటివరకు ఓటరు జాబితాకు సంబంధించి చేసిన మార్పులు, చేర్పులు, కొత్త ఓటర్ల నమోదు, తొలగింపులు ఎంతవరకు పూర్తయిందని, మాన్యువల్ గా, అలాగే ఆన్లైన్లో ఎంత శాతం పూర్తి చేశారని బిఎల్ఓల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని చెప్పారు. అదేవిధంగా ఓటరు జాబితాలో చనిపోయిన,శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్ల తొలసగింపు పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, మార్పుచేర్పుల దరఖాస్తు ఫారాలు జాగ్రత్తగా పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. అనంతరం వాడపల్లిలో ఉన్న లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం వద్ద ఖాళీగా ఉన్న స్థలంలో కళ్యాణ మండపం, తదితర దేవాలయ అభివృద్ధికి గాను పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ ద్వారా అంచనాలను

మిగతా 2లో

# ఎన్యుమరేటర్లు సమగ్ర కుటుంబ సర్వేను వేగవంతం చేయాలి

- ప్రజల నుండి ఎలాంటి డాక్యుమెంట్లకు బలవంతం చేయవద్దు
- డేటా ఎంట్రీ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో

ఎన్యుమరేటర్లు వారికి కేటాయించిన ఇండ్ల సమగ్ర కుటుంబ సర్వేను నిర్దేశించిన సమయంలో పూర్తిచేసే విధంగా సూపర్వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు చర్య తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఆదివారం సాయంత్రం ఆమె అధికారులతో సమగ్ర కుటుంబ సర్వే పై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. శని, ఆదివారాలు రెండు రోజులలో సర్వే చేయాల్సిన గృహాలు, చేసిన గృహాలు పర్సెంటజీ లతో సహా ఆమె సమీక్షించారు. మున్సిపాలిటీ స్థాయిలో గృహాలు ఎక్కువగా ఉన్నప్పటికీ ఎన్యుమరేటర్లు సర్వే బాగా నిర్వహించారని, గ్రామీణ ప్రాంతంలో కొన్ని మండలాలలో తక్కువగా ఉందని, ఈ మండలాలు తప్పనిసరిగా సర్వేను వేగవంతం చేయాలని, సోమవారం నాటికి జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలు, మండలాలలో నిర్దేశించిన లక్ష్యంలో 25 నుండి 30% కవర్ చేయాలని ఆదేశించారు. అంతేకాక సర్వే నాణ్యతతో ఉండాలని, పూర్తి వివరాలు సేకరించాలని, ఎన్యుమరేటర్లు డాక్యుమెంట్ల కోసం ప్రజలను బలవంతం చేయవద్దని అన్నారు. ఈ రెండు రోజుల్లో చేసిన సర్వే, రానున్న వారం రోజుల్లో చేసే సర్వే లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. ముఖ్యంగా 10 శాతం కన్నా తక్కువ సర్వే చేసిన మండలాలు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. పాఠశాలలో ఉన్న టీచర్ల అందుబాటును దృష్టిలో ఉంచుకొని, ఎన్యుమరేటర్లు అంకితమై పనిచేయాలని చెప్పారు. సబ్ కలెక్టర్, ఆర్డీవోలు ప్రతి రోజు సర్వేపై మండలాల వారీగా సమీక్ష నిర్వహించి సర్వే వేగవంతం అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు సర్వేను సీరియస్‌గా తీసుకోవాలని ఆమె కోరారు. డేటా ఎంట్రీ సైతం వేగవంతం చేయాలని అన్నారు. సూపర్వైజర్లు ఏరోజు సర్వే చేసిన ఫారాలను అదే రోజే ఎంపీడీవోకు అప్పగించాలని అన్నారు. అధనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్యుమరేటర్లు సర్వే పారాలలోని అన్ని కాలమ్స్ నింపాలని ఈ విషయంపై సూపర్వైజర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి ఫారాలు తీసుకునేటప్పుడు పరిశీలించి తీసుకోవాలని చెప్పారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, ఆర్డీవోలు, మండలాల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, తదితరులు ఈ టెలికాన్ఫరెన్సుకు హాజరయ్యారు.

# ప్రజలు లింకులు, ఓటీపీలు చెప్పాల్సింది లేదు

## కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ జిల్లా బ్యూరో

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి ఎవరు ఓటీపీ లేదా లింకులు అడగరని,అలాగే ప్రజలు లింకులు, ఓటీపీలు చెప్పాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ఆదివారం ఆమె నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వాడపల్లి లోని లక్ష్మీపురం, గాంధీనగర్ వీధులలో సమగ్ర కుటుంబ సర్వేను తనిఖీ చేశారు. ఎన్యుమరేటర్లు సర్వే ఎలా చేస్తున్నారో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఎన్యుమరేటర్లకు పలు అంశాలపై సూచనలు ఇచ్చారు. అనంతరం ప్రజలతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వేకు సంబంధించి ఎవరు ఎలాంటి ఓటీపీలు గాని, లింకులు కానీ అడగరని, అందువల్ల ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, ఎవరికి ఓటిపి లేదా లింకులు చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రభుత్వము నియమించిన ఉపాధ్యాయులు మాత్రమే గుర్తింపు కార్డులు ధరించి సమాచారం కోసం ఇండ్లకు వస్తారని, సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాలని ఆమె కోరారు. సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, రోజుకు కొన్ని ఇళ్ల చొప్పున కేటాయించుకొని వాటిని పూర్తి చేసేందుకు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు లక్ష్యం నిర్దేశించుకోవాలని, అలాగే సర్వే పని నాణ్యతగా ఉండాలని అన్నారు. ఎక్కడ పొరపాట్లు లేకుండా పూర్తి వివరాలతో సర్వే పారాలను నింపాలని చెప్పారు. ప్రజలు ఎన్యుమరేటర్లు ఇండ్లకు వచ్చే ముందు ప్రజలు ఆధార్, రేషన్ కార్డు, ధరణి వంటివి ముందే సిద్ధంగా ఉంచుకొని వివరాలు అందించాలని కోరారు. దామరచర్ల తహసిల్దార్ జవహర్ లాల్, ఎంపీడీవో మూర్తి, వాడపల్లి స్పెషల్ ఆఫీసర్ నాగరాజు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ దినేష్, ఆర్ ఐ సురేందర్, పంచాయతీ కార్యదర్శి శేఖర్ తదితరులు ఉన్నారు.

సూర్య



# అవును..ప్రకృతి 'వనమే'




శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : శాలిగౌరారం మండలం అడ్లూరు గ్రామంలో జడ్పీహెచ్ఎస్ స్కూల్‌కు ఎదురుంగా సుమారు ఐయిదేళ్ల క్రిందట పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేసారు. ప్రధాన రహదారి ప్రక్కన ప్రభుత్వ స్థలం ఉండటం తో అందులో మొక్కలు నాటారు. పంచాయితీ పాలకవర్గంతోపాటు సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించారు నిత్యం నీటిని అందించడంతో అవి ఏపుగా పెరిగి పెద్దవ య్యాయి. ప్రస్తుతం ఆ ప్రాంతం అడవిని తలపిస్తుంది. గ్రామస్తులు హర్షం వ్యక్తం చేయడంతోపాటు చెట్ల మధ్య చెత్త చెదారంతో ఇళ్లలోకి పాములు వస్తున్నాయని చుట్టుపక్కవాళ్ళు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఇండ్ల స్థలం కొని పంపిణీ మరిచిన పాలకులు

## 20 సంవత్సరాలుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్న నిరుపేదలు




నిరుపేదలకు ఇండ్ల స్థలాల కొరకు భూమిని కొనుగోలు చేసి పాలకులు పంచడం మార్చారని సిపి(ఐ)ఎం మండల సీనియర్ నాయకులు వేములకొండ పుల్లయ్య, సిఐటియు మండల కార్యదర్శి షేక్ చాందుపాషలు అన్నారు. ఆదివారం సిపి(ఐ)ఎం మండల శాఖ ఆధ్వర్యంలో రాజవరం గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడారు. గత 20 సంవత్సరాల క్రితం ఇల్లు లేని నిరుపేదల కోసం రాజవరం గ్రామంలో సుమారు నాలుగు ఎకరాల భూమిని కొనుగోలు చేసి ఇంతవరకు పంపిణీ చేయలేదన్నారు. ఆ ఇళ్ళ స్థలాల పంపిణీ కోసం ఇళ్ళులేని నిరుపేదలు ఎదురు చూడడం బాధాకరమన్నారు. ఇకనైనా పాలకులు నిరుపేదలను దృష్టిలో ఉంచుకొని తక్షణమే ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని, అలాగే రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి బుర్రి సైదయ్య, కటకం బ్రహ్మయ్య, బుర్రి మదు, కొండలు, బొడ్డు సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# బుజ్జవోని లక్ష్మమ్మకు నివాళులర్పించిన మాజీ జడ్పీటీసీ



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : ఆదివారం కాచారం మాజీ సర్పంచ్ సైదులు మాతృ మూర్తి బుజ్జవోని లక్ష్మమ్మ పార్థివదేహానికి మాజీ జెడ్పి టిసి గాలి రవికుమార్, కంచర్ల విజయేందర్, గుర్రంపొడు మాజీ సర్పం చ్ సయ్యద్ మియా, మొసంగి మాజీ సర్పంచ్ విష్ణు ప్రసాద్, ఎండి సుభా న్, నివాళులు అర్పించారు.

# నేషనల్ స్థాయికి ఎంపికైన గిరిజన విద్యార్థినీ మౌనిక





డిండి,మేజర్‌న్యూస్; డిండి మండలం చేర్కుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9 వ తరగతి చదువుచున్న ఇస్లావత్ మౌనిక కబడ్డి ఆటలో రాష్ట్ర స్థాయిలో ఆడి నేడు జాతీయ స్థాయిలో అండర్ 14 విబాగంలో ఎంపిక కావడం హార్షినీయమని ఆ పాఠశాల ప్రదానోపాద్యా యులు, మండల విద్యాదికారి గొప్యానాయక్ అన్నారు. ఆయన ఆదివారం స్థానికంగా విలేకర్లతో మాట్లాడుతు, ఎస్టిఎఫ్ క్రిడాల్లో సత్తాసాటి, రాష్ట్ర స్థాయిలో ఉమ్మడి నల్లగొండ జిల్లా బాలికల కబడ్డి టీంకు కెప్టెన్‌గా బాద్యతలు చేపట్టి, నేడు జాతీయ స్థాయికి ఎంపిక కావడం ఎంతో అబినందనీయమన్నారు. శనివారం యాదాద్రి జిల్లాలొని మాదాపూర్ లో7,8,9 తేదిల్లో నిర్వహించిన ఆటల్లో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించడంతో నేషనల్ స్థాయికి ఎంపక చేశారని తెలిపారు. పేద గిరిన బాలికలు చదువుతో పాటు క్రిడల్లో నైపుణ్యం ప్రదర్శించడం , జిల్లా రాష్ట్ర, చివరికి జాతీయ స్థాయిలో ఈ ప్రాంతానికి పేరు ప్రతిష్టలు తేవడం గర్వంగా వుందని, అందకు కారణమైన మౌనికను అబినందించారు. నేడు గురుకల పాఠశాలలో జరిగే పోటిల వద్దకు అమ్మాయి రానున్నదని తెలిపారు. ఈ అమ్మాయిని ఇతర విద్యార్థినీలు ఆదర్శంగా తీసుకుని ముందకు రావాలని విద్యార్థినీలకు పిలుపునిచ్చారు. ఈ లాంటి వారికి తగిన ప్రోత్సహం కల్పించినచో మరింత మంది ముందకు వచ్చే ఆవకాశాలుం టాయని పలువురు సహాయ సహాకారాలు అందించాలని ఆయన కోరారు. అమ్మాయిని అబినందిన కార్యక్రమంలో ఉపాద్యాయులు వేణు, సుజాత, పిడి. వి. శ్రీనయ్య, లింగయ్య, శ్రీనివాస్, ల క్ష్మి, వాసవి, పుష్పలత, తదితరులున్నారు.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు ఓటర్ల నమోదు ప్రక్రియను ప్రోత్సహించేందుకు ప్రత్యేక ఓటర్ నమోదు క్యాంపెయిన్ నిర్వహించడం జరిగిందని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు. ఆదివారం పోచంపల్లి మండల పరిధిలోని జూలూరు, పెద్దగూడెం, జగత్ పల్లి, నారాయణగిరి, భీమనపల్లి, శివారెడ్డిగూడెం, ఇంద్రియాల లోని పోలిం గ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఓటర్ల నమోదు కొరకు రెండు రోజుల స్పెషల్ క్యాంపెయిన్ కార్యక్రమంలో భాగంగా స్పెషల్ సమ్మరీ రివిజన్ తీరును కలెక్టర్ తనిఖీ చేయడం జరిగింది. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఇదివరకు నిర్వహించిన ఇంటింటి పరిశీలన సందర్భంగా గుర్తించిన కొత్త ఓటరు పేర్లు ఓటరు జాబితాలో చేర్చబడ్డాయా లేదా అని క్షుణ్ణంగా పరిశీలించాలని బి ఎల్ ఓ సూపర్వైజర్లకు సూచించారు. 18 సంవత్సరాలు నిండి న ప్రతి పౌరుడు తప్పక తమ ఓటును నమోదు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు. ఈ క్రమంలో ఫారం 6, ఫారం 7, ఫారం 8కి సంబంధించిన వివరాలు అడిగితెలుసుకున్నారు. కొత్తగా నమోదు చేయబడిన ఓటర్ల పేర్లను నమోదు చేయడమేకాకుండా, మరణించినవారి పేర్లను తొలగిం చాలని, అలాగే డబుల్ నమోదైన ఓటర్ల పేర్లను కూడా తొలగించాలని జిల్లా ఎన్ని కల అధికారి పోలింగ్ బూత్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహ సిల్దార్ మహేందర్ రెడ్డి, ఆర్ఐ వెంకట్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# మా నాయకుల జోలికి వస్తే ఖబర్దార్

## అసెంబ్లీ ఎన్నికలో ప్రజలు బుద్ధి చెప్పిన మారని బీఆర్ఎస్

## కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ ధ్వజం




బీబీనగర్,మేజర్,న్యూస్ః మూసీ పరివాహక ప్రాంత ప్రజల కష్టాలు చూడలేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ నది ప్రక్షాళనలో భాగంగా సంగెం మూసీ నదిని పరిశీలనకు వచ్చినందుకు భువనగిరి పట్టణానికి చెందిన కొంత మంది బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని,మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అదేవిధంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వారి స్థాయి మరిచి విమర్శించడం సరికాదని మా నాయకుల జోలికి వస్తే ఖబర్దార్ అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ హెచ్చరించారు.ఆదివారం మండలకేంద్రంలోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని స్థానిక నాయకులతో కలిసి ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి బీఆర్ఎస్ గల్లి నాయకులు వారి స్థాయిని మరిచి ప్రభుత్వంపై బురదజల్లె ప్రయత్నం చేస్తే ఊరుకోమని అన్నారు.10 సంవత్సరాల పాలనలో బీఆర్ఎస్ రాష్ట్రం మొత్తాన్ని అప్పుల కుంపటిగా మార్చిందని అన్నారు.మూసీ నదీ పరివాహక ప్రాంత ప్రజలు ఎన్నో ఎండ్లుగా పడుతున్న బాధలు చూడని బీఆర్ఎస్ కాంగ్రెస్‌ను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని విమర్శించే స్థాయి మీదా అని ప్రశ్నించారు.మూసీ ప్రక్షాళన చేస్తే మూసీ పరివాహక ప్రాంత రైతులు,కులవృతుదారుల కష్టాలు తీరుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ ప్రక్షాళనకు కార్యచరణ చేస్తుంటే భాగస్వాములు కావాలి తప్ప అడ్డుపడొద్దన్నారు.ప్రజలకు బీఆర్ఎస్‌పై విశ్వాసం లేకనే అసెంబ్లీ ఎన్నికల్లో బుద్ది చెప్పారని తెలిపారు.తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నా మా నాయకులు జోలికి వస్తే ఊరుకునేది లేదని పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గడ్డం బాల్ రెడ్డి,కాసుల ఆంజనేయులు గౌడ్,పీఎసీఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి సత్తి రెడ్డి,మాజీ ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి,యువజన నాయకులు బద్దం వాసుదేవ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

రూపొందించి పంపించాలని ఎంపీడీవోను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట తహ సిల్దార్ జవహర్ లాల్, ఎంపీడీవో మూర్తి, వాడపల్లి స్పెషల్ ఆఫీసర్ నాగరాజు, దేవాలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జ్యోతి, గ్రామ కార్యదర్శి శేఖర్ ఉన్నారు.

# మండలంలో బాలునాయక్ పర్యటన

## డిండిలో చేపల పిల్ల వదులట, గురుకుల క్రిడల్లో ముఖ్య అతిదిగా పాల్గోంటారు

## బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు

డిండి,మేజర్‌న్యూస్; దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ సోమవారం డిండి మండల పరదిలో పర్యటించనున్నట్లు, డిండి మండల బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు డి.వెంకటేశ్వర్ రావు తెలిపారు. 10 గం॥లకు స్థానిక గురుకుల పాఠశాలలో క్రిడల ప్రారంబంలో ముఖ్య అథిదిగా పాల్గోంటారు. అనంతరం డిండి ప్రాజేక్టులో చేప పిల్లల వదిలే కార్యక్రమంలో పాల్గోంటారు. తదుపరి డిండి మండల కే ంద్రంలో ని ఐటిఐలో అదనంగా నిర్మిస్తున్న నిర్మానాలను పరిశీలించనున్నట్లు తెలిపారు. మండల పరదిలోని ప్రజా ప్రతినిదులు నాయకులు అదికారులు తగిన సమయంలో పాల్గోని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# అజేయమైనది కమ్యూనిజం

## – సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : అజేయమైనదని కమ్యూనిజమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ సిపిఐ 100వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా గాంధీపార్కు సెంటర్ నుండి సిపిఐ కార్యాలయం వరకు నిర్వహించిన భారీ ర్యాలీతో సిపిఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో చంద్రశేఖర్ మాట్లాడారు. పేద ప్రజలకు అండగా ఎర్రజెండా నిలిచిందని, అనేక పోరాటాల ద్వారా బడుగు, బలహీనవర్గాల హక్కుల సాధనకై, పేదప్రజల సమస్యల పరిష్కారానికై వారి వెంట నిలిచిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. సిపిఐ వంద సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులను శాలువా, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో సిపిఐ పార్టీ కనబరిచిన తీరును గుర్తు చేశారు. అమరవీరుల పోరాట స్ఫూర్తితో పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, కంబాల శ్రీనివాస్, ఎం.వెంకటేశ్వర్లు, ఉస్తేల నారాయణరెడ్డి, దేవరం మల్లీశ్వరీ, ధూళిపాళ ధనుంజనాయుడు, గుండు వెంకటేశ్వర్లు, జడ శ్రీనివాస్, దొంతగాని సత్యనారాయణ, జడ వెంకన్న, సోమగాని కృష్ణ, ఇందిరాల వెంకటేశ్వర్లు, సుందరి పద్మ, జక్కుల రమేష్, యల్లావుల రమేష్, మామిడి వెంకయ్య, జక్కుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలే దొంగల బీభత్సం



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం ఎర్రగడ్లగూడెంలో పట్టపగలు దొంగలకు బీభత్సం సృష్టించారు ఇంటి తాళాలు పగలగొట్టి లక్ష రూపాయల విలువగల బ్రాస్లెట్ లక్ష రూపాయల నగదు అపహరించారు, బాధితుడు వంటి ఒంటెద్దు రామిరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే పోలీసులు విచారణ చేపట్టారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న హైస్కూల్ మార్నింగ్ వాకర్స్



వలిగొండ, మేజర్‌న్యూస్ : వలిగొండ హైస్కూల్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మల్లం వెంకటేష్ వివాహం ఆదివారం రామన్నపేట మండల కేంద్రంలోని జెపి గార్డెన్‌లో నిర్వహించగా ఈ వివాహ వేడుకలకు వలిగొండ హైస్కూల్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిలు నాగేల్లి వలి పోలేపాక బిక్షపతి, అసోసియేషన్ సభ్యులు దయ్యాల వెంకటేశం, ఎమ్మె లింగస్వామి, బాలగోని మధుగౌడ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఏఎన్ఎం పోస్టుపెంచాలి

## దేవేందర్ రెడ్డి




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర రెండవ ఏఎన్ఎంల సంఘం (ఏఐటీయూసీ) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తోట రామాంజనేయులు డిమాండ్. ఇటీవల పరీక్ష తేదీ ఖరారు చేసిన ఏఎన్ఎంల నోటిఫికేషన్‌లో ఉన్న 1931కు మరో 3000 పోస్టులను పెంచి వయసు మీరి పరీక్ష రాయటానికి అర్హత లేనటువంటి వారికి 100% గ్రాస్ శాలరీతో పాటు రిటైర్మెంట్ సమయంలో 10 లక్షల లైఫ్ గ్రాట్యుటీ ఇవ్వలాని, పరీక్ష రాసిన తర్వాత కూడా ఉద్యోగ అర్హత సాధించలేని రెండో ఏఎన్ఎం లకు 100% గ్రాస్ శాలరీని అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రెండో ఏఎన్ఎం ల సంఘం (ఏఐటీయూసీ) రాష్ట్ర గౌరవాధ్యక్షులు తోట రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 17న రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో జరుగుతున్న రెండవ ఏఎన్ఎంల రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ నల్లగొండలో జరిగిన నల్లగొండ జిల్లా రెండో ఏఎన్ఎంల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ గతంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో రెండవ ఏఎన్ఎం సమస్యలు పరిష్కరించాలని నిలవధిక సమ్మె చేసినట్లు ఆయన గుర్తు చేశారు. సమ్మె సమయంలో గత ప్రభుత్వం మరియు నేటి ప్రభుత్వంలోని నాయకులు హామీలు ఇచ్చినప్పటికీ అవి అమలుకు నోచుకోలేదన్నారు. రెండు నెలల కిందట రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసినప్పుడు మూడు నెలల సమయం కావాలని తెలిపినట్లు ఆయన తెలియజేశారు. ఈనెల 17వ తేదీ నాటికి మూడు నెలల సమయం అవుతుండగానే పరీక్ష తేదీని విడుదల చేయడమేం దన్నారు. గత 17 సంవత్సరాలుగా అనేక ఇబ్బందులు పడుతూ పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలకు తొలి అవకాశం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందన్నారు. అందులో భాగంగానే డిపార్ట్మెంటల్ పరీక్ష ద్వారా వీరికి నియమకాలు చేపట్టేలా అవకాశం ఇవ్వాలన్నారు. ఒకవేళ అలా సాధ్యం కానీ ఎడల మొత్తం 5000 పోస్టులను మంజూరు చేసి నియమకాలు చేపట్టాలన్నారు. వయసు రీత్యా పరీక్ష రాసే అర్హత లేని రెండవ ఏఎన్ఎంలకు 100% గ్రాస్ శాలరీతో పాటు రిటైర్మెంట్ సమయంలో 10 లక్షల రూపాయల లైఫ్ టైం గ్రాట్యుటీ ఇవ్వాలన్నారు. పరీక్ష రాసిన తర్వాత కూడా ఉద్యోగం రానటువంటి రెండవ ఏఎన్ఎం లకు 100% గ్రాస్ శాలరీతోపాటు 10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్, 10 లక్షల లైఫ్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పిహెచ్సి లలో 2500, యూపిహెచ్సి లలో 5000 జనాభా మించకుండా ఉండేలా చూడాలన్నారు. ఇతర రాష్ట్రాలలో ఎటువంటి పరీక్షలు లేకుండా రెగ్యులర్ చేస్తున్నారని తెలంగాణ రాష్ట్రంలో కనీసం ఈ సౌకర్యాలు అయినా కల్పించాలన్నారు. ఈనెల 17న రంగారెడ్డి జిల్లా శంషాబాద్ నందు జరగబోయే రెండో ఏఎన్ఎంలో రాష్ట్ర ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని ఆయన ఈ సందర్భంగా రెండు ఏఎన్ఎం లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ తెలంగాణ రాష్ట్ర రెండవ ఏఎన్ఎంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి పి రత్నకుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల గీతా రాణి, ఉపాధ్యక్షురాలు జి పుష్ప లత, సహాయ కార్యదర్శి ఆర్ అరుణ మేరీ, నాయకులు హైమావతి సరిత రమాదేవి సాలమ్మ వసుమతి పద్మ నాగమణి సునీత భాగ్యలక్ష్మి రేణుక శ్రీలత సునితకుమారి తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

చింతపల్లి, మేజర్‌న్యూస్ : మండలంలోని పలు వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ .రవీంద్ర కుమార్ ఆశీర్వదించారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ జెడ్పిటిసి కంకణాల. ప్రవీణ వెంకటరెడ్డి, కురుమేడు మాజీ ఎంపిటిసి కుంభం.శ్వేతా శ్రీశైలం గౌడ్, సీనియర్ నాయకులు ఉడతల అక్రమ్, బాజపల్లి నిరంజన్ గౌడ్, సాయిరెడ్డిగూడెం వెంకటయ్య, బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



# శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో కొలువైన శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి గుట్ట దేవస్థానం పై బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి ఆదివారం శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం భగవదనుజ్ఞ శ్రీ విష్వక్సేన ఆరాధన పుణ్యాహవాచనము రక్షాబంధన ము మృత్ సంగ్రహణము అంకురార్పణ ధ్వజపట అధివాసం నివేదన తీర్థ ప్రసాద గోష్టి కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి సల్వాది మోహన్ బాబు గ్రామ పెద్దలు అర్చకులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ ఇండ్లు రేషన్ కార్డు ఇవ్వాలి : సిపిఐ



గుండాల, మేజర్‌న్యూస్ : గుండాల మండలం మర్రిపడిగ గ్రామంలో ఆదివారం సిపిఐ గ్రామ శాఖ సమావేశం జరిగింది. సమావేశాన్ని ముఖ్యాతిగా సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్ర హాజరై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ కార్యకర్తలు సూచించారు. 2025 నూతన సభ్యత రుసుమును కార్యకర్తలు స్వచ్ఛందంగా ఇచ్చారు. సమావేశ అధ్యక్షులు అక్తర్ పాషా మాట్లాడుతూ మరిపడిగా గ్రామం అంటేనే సిపిఐ పార్టీ అని మహమ్మద్ అబాస్ పల్వాయి రామిరెడ్డి గుర్రం యాదగిరి రెడ్డి ఈ గ్రామాలలో భూస్వాములు యొక్క భూమిని పేద ప్రజలకు పంచి అనేక భూ పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఈ గ్రామంలో సిపిఐ పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని గ్రామములో పేదలకు రేషన్ కార్డులు ఇండ్లు అర్హులైన వారందరికీ ఇప్పించేందుకు సిపిఐ ఎల్లవేళలా ముందుండి పోరాటం చేస్తుందని గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇండ్ల విషయంలో నిర్లక్ష్యం చేసింది ప్రభుత్వాన్ని ఒప్పించి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేటట్లు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు పి.దయాకర్ రెడ్డి మండల సహాయ కార్యదర్శి పి.సత్యనారాయణ చారి, బత్తుల శీను, శివరాత్రి స్వామి, మల్లయ్య, సీనియర్ నాయకులు బి.బక్కయ్య, పి.బిక్షం, జి.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# గరిడేపల్లి సీపీఐ(ఎం) కార్యదర్శిగా ఎస్.కే.యాకూబ్



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : సీపీఐ(ఎం) పార్టీ కార్యదర్శిగా మండల పరిధిలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఎస్.కె యాకూబ్ సీపీఐ (ఎం) పార్టీ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులు తుమ్మల సైదయ్య బొల్లిపల్లి శ్రీనివాస్ యానాల సోమయ్య దోసపాటి బిక్షం బోయిళ్ల అర్జున్ అంబటి బిక్షం ఎస్ కే వలి మీసాల మట్టయ్య పఠాన్ మై బెల్లి రావిరాల శ్రీనివాస్ మండవ సైదులు నందిపాటి మట్టయ్య వేమగాని వెంకటేశ్వర్లు యానాల సుశీల జుట్టుకొండ కలమ్మ దోసపాటి సుధాకర్ లు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యవంతం చేసేందుకు ప్రజా పోరాటం నిర్వహిస్తామని పేర్కొన్నారు.

# నేడే బాలికల గురుకుల 10 వ జోనల్ క్రిడలు ప్రారంభం

## ముఖ్య అతిదిగా ఎమ్మెల్యే బాలునాయక్





ప్రిన్సిపాల్ వై. శీరిష

డిండి,మేజర్‌న్యూస్; డిండి బాలికల గురుకుల పాఠశాలలో సోమవారం నుండి పదవ జోనల్ క్రిడలు ప్రారంబం కానున్నట్లు ఆ సంస్థ ప్రిన్సిపాల్ వై. శీరిష తెలిపారు. ఆమే ఆదివారం విలేకర్లతో మాట్లాడుతు ప్రతి సంIIరం జర్గుతున్న క్రిడలు ఈ సంIIరం కూడ డిండిలోనే జోనల్ క్రిడలు నిర్వహించబడుతున్నాయని, ఈ క్రిడలకు ముఖ్య అతిదిగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, సంస్త జోనల్ అదికారులు హాజరుకానున్నట్లు తెలిపారు. నేటి నుండి 13 వరకు క్రిడలు నిర్వహించి 14న బహుమతుల ప్రదానోత్సవం జర్గుతుందని, ఆ రోజు ఎమ్మెల్యేతో పాటు మంత్రులు, హాజరుకానన్నట్లు తెలిపారు. ఈ క్రిడల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా లోని 9 గురుకుల పాఠశాలల నుండి 765 మంది విద్యార్థినీలు, దాదాపుగా 200 మంది ఉపాద్యాయ బృందాలు సిబ్బంది పాల్గోననున్నట్లు ఆమే తెలిపారు. విద్యార్థినీలకు, ఉపాద్యాయు లకు, సిబ్బందికి తగిన ఎర్పాట్లు పూర్తిచేయబడినట్లు తెలిపారు. అందరి సహాయ సహాకారాలతో క్రిడలు పూర్తిచేస్తామని ఆమే ఆశాబావం వ్యక్తం చేశారు.

# వెల్ఫేర్ బోర్డు క్లైములకు ఆన్‌లైన్ సర్వీసును ప్రారంభించాలి



## యల్క సోమయ్య గౌడ్

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమం కొరకు ఏర్పడ్డ వెల్ఫేర్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వం కొత్త విధానాన్ని ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలు కార్మికులకు అందకుండా చేస్తోందని సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ అన్నారు. మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో ఆదివారం ఆ సంఘం సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక విధానాలు సరికాదని, నిర్మాణరంగ కార్మికుల సంక్షేమం కోసం చేసిన పథకాలు గత రెండు నెలలుగా లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు కొత్తవి కానీ పాతవి రెన్యువల్ చేయుటకు ఆన్లైన్ సర్వీస్ నందు మీసేవ నందు సైట్ ఓపెన్ కావట్లేదు అని చెప్తున్నారు వెంటనే భవన నిర్మాణ రంగ కార్మికులకు ఇబ్బంది కలవకుండా ఇబ్బంది కలగకుండా వెంటనే ఆన్లైన్ సైట్ ను ప్రభుత్వం ఓపెన్ చేయాలని డిమాండ్ చేశారు. మొండిగా వ్యవహరించిన ఏ ప్రభుత్వం, పాలన కొనసాగించినట్లు చరిత్రలో లేదని, కార్మిక ఆగ్రహానికి గురి కావద్దని పోరాటాలు కొత్త కాదని సరైన సమయంలో తగిన బుద్ధి చెప్పడానికి కార్మికులు సిద్ధంగా ఉంటారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వెల్ఫేర్ బోర్డ్ క్లెయిమ్ లను గత రెండు నెలలుగా మీ సేవ కేంద్రాల్లో ఆన్లైన్ సర్వీసులు మూసివేయడం జరిగిందని తద్వారా కార్మికులు నష్టపోతున్నారని తక్షణమే క్లైములను కార్మికులకు అందేలా చర్యలు చేపట్టాలని, వెల్ఫేర్ బోర్డు నిధులను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలనే నిర్ణయాన్ని విరమించుకొని ప్రభుత్వమే నేరుగా సంక్షేమ పథకాలు కార్మికులకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు, వెలిదండ గ్రామ అధ్యక్షులు చామకూరి గోపీచంద్ ప్రధాన కార్యదర్శి పోతబత్తిని బాజీ గండు స్వామి ఉదయ్ చిట్టిబాబ లక్ష్మయ్య వీరస్వామి వెంకన్న నారాయణ సాంబయ్య వెంకటేశ్వర్లు ప్రశాంత్ పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో విశేష పూజలు

## శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలలో పాల్గొన్న భక్తులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : కార్తీక మాసం ఆదివారం కావడంతో యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవ స్థానానికి భక్తులు పోటెత్తారు. వరుస సెలవులు కూడా కావడంతో హైదరాబాద్ సహా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి భక్తులు తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిశాయి. శివాలయం, కార్తీక దీపారాధన, వ్రత మండపాలతో పాటు కొండపై ఎక్కడ చూసినా భక్తుల సందడే కనిపించింది. కల్యాణకట్ట, పార్కింగ్ ఏరియా, బస్ బే, దర్శన, ప్రసాద క్యూలైన్లు రద్దీగా మారాయి. దీంతో స్వామివారి దర్శనానికి 2గంటలు. స్పెషల్ దర్శనానికి ఒక గంటలకుపైగా సమయం.యాదగిరిగుట్ట కార్తీ కశోభ సంతరించుకుంది. భక్తులు కార్తీక దీపాలు వెలిగించుకోవడానికి కొండపైన ప్రధానాలయ ప్రాంగణం, శివాలయం, లక్ష్మీపుష్కరిణి, కొండ కింద వ్రత మండపం. వద్ద దీపారాధన స్టాళ్లు ఏర్పాటు చేశారు. భక్తులు కుటుంబ సమేతంగా కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో

# మోటార్ పైప్ లైన్ మంజూరు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొరటికల్ గ్రామంలో ఎస్సి కాలనీలో నెలకొన్న మంచి నీటి సమస్య పరిష్కారానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నల్లగొండ జిల్లా కలెక్టర్ నిధుల నుండి రూ.75,000 విలువ గల మోటర్, పైపులను మంజూరు చేయించారు. ఆదివారం అట్టి మోటార్ పైపు లైన్లను కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మందుల బీరప్ప ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మోటార్ ఫిట్టింగ్ చేశారు.ఈ సందర్భంగా కొరటికల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దండు లింగస్వామి, మాజీ సర్పంచ్ ఆరకంటి పాపయ్య, మాజీ వార్డ్ నెంబర్ మందుల స్వామి, అద్దంకి రామలింగం, బైండ్ల దాసు, భీమనపల్లి చంద్రయ్య, పాలంచి సైదులు, పెరమళ్ళ రమేష్,యనమల రామారావు, కురుపాటి రాములు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రిని కలిసిన కంచుకట్ల సుభాష్

## ఫ్లోరోసిస్ సమస్యను సాగునీరుతో శాశ్వతంగా పరిష్కరించాలని విన్నపం



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : జిల్లాలో ఫ్లోరోసిస్ సమస్యకు శాశ్వత పరిష్కారం కొరకు తాగునీరు సాగునీరు అందించి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ ఫ్లోరిసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ కంచికట్ల సుభాష్ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌నీ కలిసి వినతిపత్రం అందజేశారు. శివన్నగూడ, కిష్టరాయన్‌పల్లి, గొట్టిముక్కుల ప్రాజెక్టులను పూర్తిచేసి డిండి ఎత్తిపోతల ద్వారా నల్లగొండ జిల్లాకు 3లక్షల 50 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని లేఖలో పేర్కొన్నారు. ఫ్లోరోసిస్ వికలాంగులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇస్తున్న పింఛన్లను తెలంగాణలో అందించాలని కోరారు. ఈ ప్రాజెక్టులకు అధిక నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపలకన పూర్తి చేయాలని కంచుకట్ల సుభాష్ కోరారు. దీనిపై కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సానుకూలంగా స్పందించినట్లు సుభాష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెలుతురు పత్రిక ఎడిటర్ బక్క యాదయ్య, మహేశ్వరం వెంకటేశ్వర్లు మారోజు వెంకటాచారి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన రేపాక ప్రదీప్ రెడ్డి

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన కందుల నరసింహ లక్ష్మమ్మ దంపతుల కుమారుడు సందీప్ వివాహం హైదరాబాద్ బోడుప్పల్లోని వీవీఎస్ గార్డెన్‌లో ఘనంగా జరిగింది. ఈ వివాహానికి ఇందుర్ విద్యాసంస్థల చైర్మన్ రేపాక ప్రదీప్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట రెడ్లరేపాక మాజీ సర్పంచ్ మాద లావణ్య శంకర్ గౌడ్, కందుల నరేష్, గాడిపల్లి యాదయ్య కందుల మహేష్, పచ్చిమట్ల మల్లేష్, కందుల సంజీవ, కొమ్ము రాజు, శాగంటి రాజేష్, కందుల భాస్కర్, కందుల ప్రవీణ్, కందుల మహేందర్, కందుల స్వామి, కందుల మహేష్, కందుల సునీల్, కందుల నవీన్, కందుల సాయి, కందుల సురేష్, కందుల వెంకటేష్, కందుల ఉదయ్, దుబ్బ గణేష్,మనోజ్ అజయ్, శివ పాల్గొన్నారు.



# పరిధి దాటి మాటలాడుతున్న గల్లి బీఆర్ఎస్ నాయకులారా...జాగ్రత్త

– కూర వెంకటేష్

★ పార్టీలో బి-ఫారం తెచ్చుకోలేని గల్లి లీడర్లు

★ భాషను మార్చుకొని-విజ్ఞానం పెంచుకోవాలి

★ రానున్న కాలంలో బీఆర్ఎస్ పార్టీ కనుమరుగౌతుంది

భువనగిరి మేజర్న్యూస్ః అధికారం తెలంగాణ రాష్ట్రంలో కోల్పోయిన కూడ బీఆర్ఎస్ గల్లి లీడర్లు తమ పరిదిని దాటుతున్నారని ...జాగ్రత్తగా ఉండాలని భువనగిరి పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు కూర వెంకటేష్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన జన్మదిన వేడుకల సందర్భంగా కాంగ్రేస్ పార్టీని గెలిపించిన ప్రజల కోసం మూసి ప్రక్షాళన(సుద్దీకరణ) చేయాలన్న గొప్ప మంచి మనస్సుతో యాదాద్రిభువనగిరి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టలోని లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని,మూసి రక్కసిని పారద్రోలుటకు భువనగిరి నియోజక వర్గంలోని వలిగొండ మండల పరిదిలోని సంగమేశ్వరను దర్శించుకుని,రైతులు,ప్రజలతో కలసి పాదయాత్రను నిర్వహించినారని భువనగిరి పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు కూర వెంకటేష్ తెల్పారు.ఈ సందర్భంగా భువనగిరి పట్టణంలోని రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల సమావేశంలో పలువురు కాంగ్రేస్ నాయకులు ప్రమోద్ కుమార్,మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,మాజీ మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్,అవేస్ చీస్తీ పాల్గోని మాటలాడుతు తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ కాళ్ళు మొక్కి,దళితులకు ముఖ్యమంత్రి పదవిని ఇస్తానని చెప్పి మోసం చేసిన బీఆర్ఎస్ మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ,గత 10 సంవత్సరాల కాలంలో తెలంగాణను అన్ని రంగాలలో ముంచిన కేసిఆర్‌ను ఆడగాలని గల్లి బీఆర్ఎస్ లీడర్లను హెచ్చరించినారు.హన్మానవాడ రోడ్డు దాటని వ్యక్తి,బీఆర్ఎస్ పార్టీలో కనుమరుగౌతానన్న భయంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన ,నాయకులపైన మాటలాడే భాష మార్చుకో,లేకుంటే రానున్న కాలంలో కనుమరగౌతావు అని అన్నారు.గత ఎన్నికల సమీపిస్తున్న వేళ భువనగిరి పట్టణంలో ఇష్టం వచ్చినట్టు పనులు చేసి,నేడు కాంగ్రేస్ పార్టీ భువనగిరి పట్టణంలో ఎలాంటి అబివృద్ధి చేయడంలేదు అని అనడం సరైనది కాదు అని అన్నారు.అదికారంలోకి వచ్చి కేవలం 11 నెలలోనే గత బీఆర్ఎస్ పార్టీ విడచిపెట్టిన పనులను రహదారి వెంట మరియు భువనగిరి పట్టణంలోని 33కెవి కరెంట్ లైన్ల కోసం 4 కోట్లు విద్యుత్ శాఖకు చెల్లించి పనులను మొదలుపెట్టినామని తెల్పారు.గత 10 సంవత్సరాల కాలంలో పేదలను మభ్యపెడుతు డబుల్ బెడ్ రూం ఇండ్లను పూర్తి చేయకపోతే భువనగిరి ఎమ్మెల్యే చోరవ తీసుకుని సంబందిత మంత్రికి విన్నవించి,త్వరగా పూర్తి చేసి పేదలకు ఇవ్వడం జరుగుతుందని



తెల్పారు.ధర్మారెడ్డి,పిలాయి కాలువ,బోల్లెపల్లి కాలువల పనుల పూర్తి కోసం 266 కోట్లు స్దానిక ఎమ్మెల్యే మంజూరు చేయించినట్టు తెల్పారు.బస్వాపురం ప్రాజెక్ట్‌లో నష్టపోతున్న రైతులకు,ప్రజలకు రావలసిన నష్ట పరిహారంను మంత్రితో మాటలాడుతు 50కరోట్లు మంజూరు చేయించినారని తెల్పారు.మూసి ప్రక్షాళనతోనే అన్ని కూలాల వారు అబివృద్ధి చెందుతారని తెల్పారు.మూసి పరివాహక ప్రాంత ప్రజలు మూసి సుద్దీకరణ,సుందరికణతోనే తమ జీవితాలు భాగుపడుతాయని అందుకు తాము సంపూర్ణ మద్దతు కాంగ్రేస్ ప్రభుత్వానికి తెల్పుతున్నారని తెల్పారు.రానున్న కాలంలో బీఆర్ఎస్ పార్టీ కనుమరుగౌతుందని తెల్పారు.మంత్రి కోమటిరెడ్డి కడిగిన ముత్యంలాంటి రాజకాయ నాయకుడు అని అన్నారు.తెలంగాణ రాష్ట్రం కోసం తన మంత్రి పదవిని తృణపాయంగా వదిలిన నాయకుడు అని అన్నారు.ప్రజల మద్దతుతోనే ఇప్పటికే 6 సార్లు ఎమ్మెల్యేగా,2 సార్లు మంత్రిగా,ఒకసారి ఎంపిగా పని చేసిన చరిత్ర అని తెల్పారు.గత 10 సంవత్సరాల కాలంలో విద్యార్దుల సమస్యలను పరిష్కరించలేదు అని తెల్పారు.ఏనాడు అదికారంలో ఉన్న భువనగిరిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల పేరు ఎత్తలేని దద్దమ్మలు బీఆర్ఎస్ నాయకులు అని విమర్శించినారు.మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రంను అప్పుల రాష్ట్రంగా మార్చిన బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు.నేడు భువనగిరి నియోజక వర్గంను మరియు భువనగిరి పట్టణంను అన్ని విధాలుగా అబివృద్ధి పరుచుటకు స్దానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముందుకు పోతున్నారని తెల్పారు.బీఆర్ఎస్ గల్లి లీడర్లు భాషా మార్చుకోండి,లేదంటే ప్రజలే తగిన బుద్ధి చెప్పుతారు అని అన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

ఆనగంటి వెంకటేష్ డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి

వలిగొండ, మేజర్న్యూస్ : తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాలో ప్రియాంక గాంధీ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభలో యూత్ డిక్లరేషన్ ఐదు అంశాల మీద ఇవ్వడం జరిగింది. ఇప్పటివరకు ఇచ్చిన హామీలను యూత్ డిక్లరేషన్ లోని అంశాలను అమలు చేసిన పరిస్థితి కనిపించడం లేదని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ అన్నారు. ఆదివారం వలిగొండ పట్టణంలోనీ శివశక్తి ఫంక్షన్‌హాల్‌లో డివైఎఫ్ఐ జిల్లా మహాసభలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగులంతా ఎన్నో ఆశలతోటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలో తీసుకురావడంలో సర్వ ప్రయత్నాలు చేసి అధికారులకు తీసుకురావడం జరిగింది ఎన్నికల ప్రచారంలో భాగంగా రంగారెడ్డి జిల్లాలో ప్రియాంక గాంధీని ముఖ్య అతిథిగా పిలిచి యూత్ డిక్లరేషన్ పేరుతో 5 అంశాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది కానీ నేటికీ ఇచ్చిన హామీలల్లో ఏ ఒక్కటీ అమలు జరిగిన దాఖలాలు కనిపించడం లేదని వారు అన్నారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో యూత్ డిక్లరేషన్ లోని అంశాలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ మహాసభలలో భవిష్యత్తు యువజన ఉద్యమాలకు




శ్రీకారం చుట్టడం కోసం పాలక ప్రభుత్వాలు యువతకు ఇచ్చిన హామీల అమలు కోసం పోరాటాలు రూపకల్పన చేయడం జరిగింది. ఈ మహాసభల్లో నాయకులు ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు మామిడి వెంకటరెడ్డి, ప్రజాసం ఘాల నాయకులు మాటూరు బాలరాజు, మద్దెల రాజయ్య, సిర్పంగి స్వామి, తుర్కపల్లి సురేందర్, డివైఎఫ్ఐ నాయకులు నాగటి ఉపేందర్, పల్లె మధు కృష్ణ, కవిడే సురేష్, ఎండి ఖయ్యూం, ఉప్పలపల్లి బాలకృష్ణ, దయ్యాల మల్లేష్, చెన్న రాజేష్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, ధ్యానబోయిన యాదగిరి, రత్నం శ్రీకాంత్, మెట్టు శ్రవణ్, బోనగిరి గణేష్, వడ్డేమాను విప్లవ్, సుర్వి కిరణ్, దుబ్బాక జగన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులతో మోసపోవద్దు

– ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



బొమ్మలరామారం, మేజర్న్యూస్ : రైతులకు ఐకెపి సెంటర్లు అందుబాటులో ఉన్నాయని దళారులకు ధాన్యం అమ్ముకొని మోసపోవద్దని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని పిల్లిగుండ్లతండా,మర్యాల చౌదర్‌పల్లి,రాంలింగంపల్లి,జలాల్‌పూర్ గ్రామాలలో ఆదివారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ మద్ధతు ధర పొందాలని అన్నారు. రైతులకు గన్నిబ్యాగులు ఎలాంటి సమస్య లేకుండా ఐకెపి సెంటర్లు పని చేస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. కుల గణనకు ప్రజలు సంతోషంగా సహకరిస్తున్నారని అన్ని రాజకీయ పార్టీలు కుల గణనకు సహాయసహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీఏసియస్ ఛైర్మన్ గూదె బాల్‌నర్సింహ, వైస్ ఛైర్మన్ ఏనుగు కొండల్ రెడ్డి, భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బైసు రాజేష్ పైలెట్, మండల పార్టీ అధ్యక్షులు సింగిర్తి మల్లేష్, జూపల్లి శ్రీకాంత్,మోకు మధుసూదన్‌రెడ్డి,మన్నె శ్రీధర్,రామిడి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగభైవంగా స్వర్ణగిరిలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం



భువనగిరి మేజర్న్యూస్ః స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలంలో స్వామి వారి కళ్యాణం అంగరంగభైవంగా అర్చక స్వాములు నిర్వహించారు.ఉదయం 10ః30 నుండి 12 గంటల వరకు శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని పట్టు పీతాంబరాలతో మనిమయ శోభిత వజ్రాభరనాలతో సుగంధ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీవారి వైభవోత్సవ మండపంలో శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.భక్తులు అదిక సంక్యలో పాల్గొన్ని తరించారు.

# 3వ సారి మండల కార్యదర్శిగా బిక్షం

నల్గొండ టౌన్, మేజర్న్యూస్ : సిపిఎం తిప్పర్తి మండల కార్యదర్శిగా మూడోసారి ఎన్నికైన మన్నెం బిక్షంకి శుభాకాంక్షలు తెలుపుతూ టౌన్ కమిటీ సభ్యునిగా సిపిఎం పార్టీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం. తిప్పర్తి మండలంలో ఇంటింటికి సిపిఎం అని మన్యంభిక్షం. సిపిఎం పార్టీ అభివృద్ధి కాంక్షిస్తూ మండల కార్యదర్శి ఎన్నికైన మన్నెం బిక్షంకి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.



సూర్య



# బిజెపి సీనియర్ నాయకులు మిర్యాల రాములుకి ఘన నివాళులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు పట్టణ కేంద్రానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు మిర్యాల రాములు శనివారం రాత్రి చనిపోయారు. విషయం తెలుసుకున్న బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి శ్రేణులు ఆదివారం రాములు చిత్ర పటానికి ఘనంగా పూలమాళలు వేసి నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆభగవంతుని ప్రార్థించారు. భారతీయ జనతా పార్టీకి మండలంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కర్నాటి లింగయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి సతీష్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఏర్పుల క్రాంతి కుమార్, దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య,పోలే వెంకటేశ్వర్లు, బొంత లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సమగ్ర సర్వేను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : గరిడేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 257 ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాన్ని, కుటుంబ సమగ్ర సర్వే ను ఆదివారం జిల్లా అడిషనల్ కలెక్టర్ పి.రాంబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. 9,10 తేదీలలో నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాంపియన్ భాగంగా ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తర్వాత సమగ్ర కుటుంబ సర్వేను ఆయన పరిశీలించారు. సర్వేను పకడ్బందీగా చేపట్టాలని, ఎన్యుమరేటర్స్ ప్రతి ఇంటిని సందర్శించి ఇంటి యజమానులతో సఖ్యతగా ఉండి సమాధానం రాబట్టాలని, ఎన్యుమరేటర్స్‌కు ప్రజలు సహకరించాలని అన్నారు. ఆయన వెంట ఏ ఎస్ఓ గోపి, డిప్యూటీ తాసిల్దార్ స్రవంతి, ఆర్ఐ జి.రాంబాబు, జూనియర్ అసిస్టెంట్ శ్రీను, బి ఎల్ ఓ నర్సిరెడ్డి తదితరులు ఉన్నారు.

# ఏఐటీయూసీ జిల్లా శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

## - నూనె వెంకటేశ్వర్లు జిల్లా సహాయ కార్యదర్శి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించే ఏఐటీయూసీ, నల్లగొండ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు 11వ తేదీన మిర్యాలగూడ కరీం ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు తెలిపారు. దేశానికి స్వతంత్రం రాకముందే 20 సంవత్సరాల ముందే ఏర్పడిన మొట్టమొదటి కార్మికసంఘం ఏఐటీయూసీ అని, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సుదీర్ఘ పోరాటాలు చేస్తూ, కేంద్ర ప్రభుత్వం 44 కోడ్ల ఉన్న చట్టాలను 4 కోడ్లుగా కుదించి కార్పోరేట్, పెట్టుబడిదారులకు, అనుగుణంగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్, వ్యవస్థ రద్దు కోసం, కనీస వేతన హక్కుల కోసం, ఉద్యోగ భద్రత పిఎఫ్, పిఎస్ఐ, సౌకర్యాన్ని అమలు చేయాలని, కార్మికులకు పిలుపునిచ్చారు. రాజకీయ పరిస్థితుల పై, చట్టాలపై అవగాహన కల్పించడం కోసం 11న మిర్యాలగూడలో రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుంది. కావున కార్మికులందరు పాల్గొని విజయవంతం చేయగలరని పిలుపునిచ్చారు.

# సంగెం మూసి బ్రిడ్జి వద్ద శివుడికి పాలాభిషేకం






వలిగొండ, మేజర్‌న్యూస్ : ఈనెల 8న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసి ప్రక్షాళన పునర్జీవం పేరుతో భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగెం గ్రామానికి విచ్చేసి మూసి ప్రక్షాళన గురించి మాట్లాడి అనంతరం మాజీ ముఖ్యమంత్రి ఉద్యమ నాయకుడు కేసీఆర్ పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అనుచితమైన వ్యాఖ్యలు చేసి బుల్డోజర్లతో తొక్కిస్తాం అంటూ హింసను ప్రేరేపించే విధంగా మాట్లాడిన తీరు వారి రాజకీయ పతనానికి నిదర్శనమని అన్నారు. అంతేకాకుండా నల్లగొండ జిల్లా ప్రజలు ఉద్యమకారుల కన్న జిల్లాని మీరే అన్నారు రేపు రాబోయే రోజుల్లో మూసి ప్రక్షాళన జరగకపోతే మీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలే కాంగ్రెస్ పార్టీని తరిమికొడతారని ఈ సందర్భంగా హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రం కోసం తెలంగాణ ఉద్యమం ప్రారంభించి తన ప్రాణాలు లెక్క చేయకుండా రాష్ట్రం కోసం పాటుపడిన వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన పై మాట్లాడే మాటలు వెంటనే వెనుకకు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి ప్రజలకు చేసింది ఏమీ లేదని ఇప్పటికి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలం ఎలా తీసిన పార్టీ కాంగ్రెస్ పార్టీని గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ప్రజలకు సమయానుకూలంగా ఇచ్చిన హామీలను నెరవేర్చిందని వారు తెలిపారు ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కెసిఆర్ పై మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడాలని వారికి ఇతూ పలికారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సంగెం టిఆర్ఎస్ పార్టీ నాయకులు కీసరి రాంరెడ్డి, కాసుల కృష్ణ, వరికుప్పల మల్లేష్, సందీప్, వలిగొండ మాజీ జెడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్, సింగిల్విండో చైర్మన్ సురకంటి వెంకటరెడ్డి, రైతు సమన్వయ సమితి మాజీ కోఆర్డినేటర్ పడమటి మమత, మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి, వలిగొండ మాజీ ఎంపీటీసీ పలుసం రమేష్, ఉద్యమ నాయకులు వలమల్ల కృష్ణ, మండల మహిళా అధ్యక్షురాలు మద్దెల మంజుల, డేగల పాండు, ఎడ్ల నిరంజన్ రెడ్డి, మద్దెల సందీప్, పట్టణ అధ్యక్షులు అప్రోచ్, కళ్లెం మారయ్య, బలుకూరి నరేష్ రెడ్డి, శాంత కుమార్, పోలెపాక సత్యనారాయణ, మొగులయ్య, కాశమల్ల శేఖర్, దొంతర బోయిన నరేష్, ఈ తాప నరసింహ, కీసరి కిరణ్ రెడ్డి, మల్లారెడ్డి, వరికుప్పల మధు, బద్దం రాఘవరెడ్డి, ఉండాడి రామచంద్రం, సురకంటి మురళి, చింతారుల నాగరాజు, తాడూరి లింగస్వామి, ఉండాడి వెంకటేశం, శ్రీరామ్ వెంకటేశం, పబ్బతి మల్లేశం, పుల్గం మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య జిల్లా నూతన కమిటీ ఎన్నిక

చండూర్, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు శ్రీ తేలుకుంట్ల చంద్రశేఖర్ ఆదివారం భవాని ఫంక్షన్ హాల్లో నిర్వహించిన చండూరు పట్టణ మరియు మండల ఆర్యవైశ్య మహాసభ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఇట్టి ఎన్నికల లో భాగంగా మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా తడకమళ్ల శ్రీధర్ మరియు పట్టణ అధ్యక్షుడిగా తాడిశెట్టి సంతోష్ ఏకగ్రీవంగా ఆర్యవైశ్య సోదరసోదరీమణులు ఎన్నుకోవటం జరిగింది. వారు ఇరువురు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తోడ్పడుతూ అదేవిధంగా పేద ఆర్యవైశ్యులకు అండగా ఉంటూ ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు తీసుకొని ముందుకు పోతామని తెలియ చేస్తూ మా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా మండల కార్యదర్శిగా తాడిశెట్టి వెంకన్న, కోశాధికారిగా దాచేపల్లి సంపత్, పట్టణ కార్యదర్శిగా వాస రాంబాబు, కోశాధికారిగా సోమవారపు చంద్రుడును నియమించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు, ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యనభ్యసించిన (1985-1986 బ్యాచ్) పూర్వ విద్యార్థులు మండల పరిధిలోని గుండ్ల సింగారం గ్రామంలోని ఐఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి గత స్మృతులను, తీపి జ్ఞాపకాలను నెమరువేసుకొని ఆనందంగా గడిపారు. అలనాటి గురువులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సాపాది వెంకటరెడ్డి, సి.వి.ల్.ప్రసాద్, దాసరోజు ప్రభాకరాచారి, పోలోజు వెంకటాచారి, రజాక్, మహమూద్, దామోదర్ రెడ్డి, శ్రీనివాస్, బిక్కి గురవయ్య, బత్తుల వెంకటనర్సు తదితరులు పాల్గొన్నారు.

# భక్తికి కులమత బేధాలు లేవని నిరూపించిన ముస్లిం వ్యక్తి



మోతే, మేజర్‌న్యూస్ : మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్న ఘటన మండల పరిధిలోని మామిల్ల గూడెం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఎస్.కే నజీర్(వి.ఆర్.ఓ) అనే వ్యక్తి ఆదివారం ఇంట్లో స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అయన మాట్లాడుతూ అన్ని కులాలు మతాలు ఒకటే అని నమ్మే దేశం మన భారతదేశం, మన అందరం బరతీయులమని చెప్పుకొచ్చారు. మతసామరస్యం చాటుతున్న నజీర్ను స్థానికులు మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు పులిగుజ్జు అంజయ్య స్వామి, అంబటి కళింగ రెడ్డి స్వామి,సైదులు స్వామి,గ్రామంలోని అయ్యప్ప స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం ఆరబెట్టు.. తేమ శాతం తగ్గించు !

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎక్కువగా పండించేది వరి, కొన్నిచోట్ల ముందస్తు వరి కోతలు ప్రారంభమయ్యాయి. మరికొన్ని చోట్ల కోతకు వస్తున్నాయి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో కొనుగోళ్లు మొదలయ్యాయి. ఈ సమయంలో పంటకు గిట్టుబాటు ధర దక్కాలంటే మార్కెట్ నిబంధనలకు అనుగుణంగా అన్నదాతలు వడ్లు తీసుకురావాల్సిందే. ఇందుకోసం పంట ఆరబెట్టడంతో పలు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయాదికారులు సూచిస్తున్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ఏ గ్రేడ్ వడ్ల కు రూ. 2320, బి గ్రేడు కు రూ.2300 లభిస్తోంది.

***(కోతల సమయంలో....)***

పంటల్లో 20 శాతం కర్రలు పచ్చిగా ఉన్నప్పుడే కోతలు చేపట్టాలి. పూర్తిగా ఎండిన తర్వాత కోస్తే గింజ రాలే అవకాశం ఉంటుంది. మరీ పచ్చిగా కోస్తే మంచిది కాదు. గింజ పగిలి నూక శాతం ఎక్కువవుతుంది. కోసిన ధాన్యాన్ని కుప్పగా పోయకుండా వెంటనే ఆరబెట్టాలి. వరి యంత్రాలతో కోసినప్పుటీకి పంటలో మట్టి పెల్లలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

***(రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు)***

కోసిన ధాన్యాన్ని తాటి పత్రాల మీద పోసి మూడు నుంచి నాలుగు రోజులపాటు ఆరబెట్టాలి. రోజుకు మూడుసార్లు పంటను తిరిగేసి ఆరబెట్టాలి. రాత్రివేళ మంచు కురుస్తోంది. వడ్లపై పడకుండా తాటి పత్రాలు కప్పి ఉంచాలి. ఉదయం సూర్యుడి కిరణాలు రాగానే తాటి పత్రాలు తీసేయాలి. కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని తీసుకురాకముందే తేమశాతం 17 శాతం కంటే తక్కువగా ఉండేలా చూసుకోవాలి. పంటలో దుమ్ము, తాలు ఉంటే తొలగించాలి.

# ముమ్మరంగా ఇంటింటి సర్వే



మునగాల, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, ఉపాది, విద్యా, రాజకీయం, కుల గణన పై నిర్వహించే ఇంటింటి సర్వే మండలంలోని బరాఖాత్ గూడెం, కృష్ణానగర్, నారాయణ గూడెం గ్రామాలలో ఆదివారం ముమ్మరంగా సాగుతుంది. ఈ ఇంటింటి సర్వే ను తాసిల్దార్ ఆంజనేయులు పరిశీలించారు. ఫామ్ నింపేటప్పుడు ఎటువంటి తప్పులు దొరలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. సర్వే చేసి అధికారులకు ప్రజలు అందుబాటులో ఉండి వారికి కావాల్సిన సమాధానాలు చెప్పి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ రామారావు, సూపర్వైజర్లు వసంత, శైలజ, ఎన్యూమరేటర్లు సత్యనారాయణ, నాగరాజు, రజిత తదితరులు పాల్గొన్నారు.

**మునుగోడు :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక,



ఆర్థిక, విద్య, ఉపాధి,కుల సర్వే సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే మండలంలోని గుండ్లోరిగూడెం గ్రామ పంచాయతీలో ఆదివారం గడప గడపకు తిరుగుతూ వివరాలను ఎన్యుమరేటర్ పుష్పరెడ్డి సర్వే చేశారు. సర్వేకు సంబంధించి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు జంగిలి నాగరాజు సర్వే సిబ్బందికి సహకారం అందించారు.

**డిండి ;** తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రాతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ



సర్వేను మండలంలో ఎనిమినేటర్లు ఇతర సిబ్బంది పకడ్బందిగా పొరపాట్లు జర్గకుండా చేయాలని తహసీల్దార్ అంబటి అంజనేయులు సూచించారు. ఆయన ఆదివారం డిండి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సమగ్ర సర్వే తీరును పరిశీలించి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. అలాగే మండల పరిధిలోని చెర్కుపల్లి, గోనకోల్, సింగరాజ్ పల్లి తదితర గ్రామాల్లో జర్గుతున్న సర్వేను పరిశీలించారు. సిబ్బందికి ప్రజలతో ఎలా నడుచుకోవాల్లో, ఎవరిని ఇబ్బందులు పెట్టవద్దని సూచించారు . ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకన్న సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.





**వలిగొండ :** మండల పరిధిలోని ఆరూరు వేములకొండ గ్రామాలలో ఆదివారం సమగ్ర ఇంటింటి కుటుంబ కులగణన సర్వేను స్థానిక తహసీల్దార్ పి శ్రీనివాసరెడ్డి ఎంపీడీవో జితేందర్ రెడ్డి పరిశీలించి అనంతరం వారు మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు సూచించింది సర్వేను ప్రకడ్బందీగా నిర్వహించాలని ఎన్యూమరేటర్లకు అధికారులు పలు సూచనలు సలహాలు తెలిపారు. ప్రజలు సర్వే అధికారులు మీ ఇంటి వద్దకు వచ్చినప్పుడు వారికి సహకరించి మీ కుటుంబ యొక్క వివరాలను వారికి అందజేసి సహకరించాలని కోరారు.

# అంగన్వాడీల పట్ల గుజరాత్ హైకోర్టు తీర్పు హర్షనీయం

## – తెలంగాణా ప్రభుత్వం కూడా ఆ తీర్పును అమలు పరచాలి

## – ప్రభుత్వోద్యోగులుగా అంగన్వాడీ సిబ్బందిని గుర్తించాలి

## అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు యడమ సుమతమ్మ

కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : అంగన్వాడీ టీచర్లు, హెల్పర్‌లను శాశ్వత ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలని గుజరాత్ హైకోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించడం పట్ల తెలంగాణా టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు యెడమ సుమతమ్మ హర్షం వ్యక్తం చేశారు. అంగన్వాడీ సిబ్బందిని ప్రభుత్వ సర్వీసులోకి తీసుకుని, రెగ్యులరైజేషన్ ప్రయోజనాలు అందించడానికి ఒక విధానం రూపొందించాలని గుజరాత్ హైకోర్టు సూచించిందని, హైకోర్టు తీర్పు దేశవ్యాప్తంగా లక్షల మందికి ప్రయోజనం చేకూర్చనుందని తెలిపారు. 1983–2010 మధ్య కేంద్ర ప్రభుత్వ సమగ్ర బాలల అభివృద్ధి సేవల (ఐసీడీసీ) పథకం కింద నియమితులైన అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు దాఖలు చేసిన పిటిషన్లపై గుజరాత్ హైకోర్టు పైవిధంగా తీర్పు ఇచ్చింది. ఆరేళ్ల లోపు పిల్లలు, గర్భవతులు, పాలిచ్చే తల్లుల కోసం ఐసీడీసీ కింద అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. రోజుకు ఆరు గంటల చొప్పున పదేళ్ల నుంచి పనిచేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులకు నెలకు రూ.5,000 నుంచి రూ.10,000 గౌరవ వేతనం ఇచ్చి సరిపెడుతున్నారని పిటిషనర్లు కోర్టు దృష్టికి తెచ్చారు. తాత్కాలిక ప్రాతిపదికపై నియమితులయ్యే నాలుగో తరగతి ఉద్యోగులకు సైతం రూ.15,000 కనీస వేతన స్కేలును వర్తింపజేస్తున్నారని తెలిపారు. తమకు వారికన్నా ఎంతో తక్కువ జీతాలిస్తున్నారని ఫిర్యాదు చేశారు. గుజరాత్ హైకోర్టు పోర్టల్‌లో తీర్పు ప్రచురితమైన తేదీ నుంచి ఆరు నెలల్లో అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులను ప్రభుత్వ సర్వీసులోకి తీసుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఒక విధానం చేపట్టాలని న్యాయమూర్తి జస్టిస్ నిశిల్ కరియెల్ ఆదేశించారు. ఆ విధానంలో వేతన స్కేలు, బకాయిల చెల్లింపు గురించి స్పష్టంగా వివరించాలన్నారు. ఆ విధానం రూపుదిద్దుకునేలోపు అంగన్వాడీ కార్యకర్తలను మూడో తరగతి ప్రభుత్వోద్యోగులుగా, అంగన్వాడీ సహాయకులను నాలుగో తరగతి ఉద్యోగులుగా పరిగణించి కనీస వేతన స్కేలు ప్రకారం జీతభత్యాలు చెల్లించాలని హైకోర్టు న్యాయమూర్తి ఆదేశించారు.ఇదే తరహాలో తెలంగాణా ప్రభుత్వం కూడా అంగన్వాడీ ల కష్టాన్ని గుర్తించి గుజరాత్ తరహా తీర్పును అమలు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్దించారు. తెలంగాణా ప్రభుత్వం అంగన్వాడీ లకు న్యాయం చేస్తుందన్న విశ్వాసం తమకున్నదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాకు న్యాయం చేస్తారని ఆశభావం వ్యక్తం చేసారు.. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కోట్ల శోభ, జ్యోతి, అనురాధ, యాదమ్మ, శాంతాభాయి తదితరులు పాల్గొన్నారు.

# వివాహానికి హాజరైన ఎమ్మెల్యే

మేళ్లచెరువు, మేజర్‌న్యూస్ : మేళ్లచెరువులోని మై హోం సిమెంట్స్ ఆడిటోరియంలో జరిగిన వివాహానికి కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకునూరి భాస్కర్ రెడ్డి, ఉమ్మడి మేళ్లచెరువు మండలం మాజీ ఎంపీపీ ఇరిగెల లక్ష్మీ రామకృష్ణారెడ్డి, మేళ్లచెరువు మాజీ ఎంపీపీ కొట్టె పద్మ సైదీశ్వరరావు, శివాలయం చైర్మన్ శాగంరెడ్డి శంబిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సాముల నాగిరెడ్డి, శివాలయం ధర్మకర్తలు కమతం శ్రీనివాసరావు శాగంరెడ్డి గోవింద్ రెడ్డి, మిట్టకోలు సాయికుమార్ అధిక సంఖ్యలో ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఈనెల 18న భద్రావతి భావనా ఋషి దేవాలయ విగ్రహప్రతిష్ట

మేళ్లచెరువు, మేజర్‌న్యూస్ : శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవస్థాన కార్య నిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డిని, చైర్మన్ శాగంరెడ్డి శబ్బిరెడ్డిని, ఆలయ సిబ్బంది కూన్ రెడ్డి కొండారెడ్డిని, నరసింహారెడ్డిని ఈనెల 18వ తారీఖున సోమవారం నూతనంగా నిర్మించిన భద్రావతి భావనా ఋషి దేవాలయ విగ్రహప్రతిష్ట, కీర్తి ధ్వజ ,కలశ, చండీయాగము హెూత్సవమునకు ఆహ్వానించడం జరిగింది. ఇందుకు వారు సానుకూలంగా స్పందించి ఎటువంటి సహాయ సహకారములు కావాలన్నా చేస్తామని తెలిపారు.

# ఉపాధి హామీ పథకం నిధుల క్రింద వేసిన నక్ష బాటకు రక్షణ కరువు...!

## - నక్ష బాటను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోండి

## - మండల తహసీల్దార్ స్టేషన్ హౌస్ అధికారికి లేఖ

## - ఎంజిఎన్ఆర్ఇ జిఎస్‌లో 12 ఫీట్ల వెడల్పుతో వేసిన రోడ్డు

## - 9 ఫీట్లకు తగ్గించిన ఆక్రమణ దారులు

## - అక్రమించకుండ చుట్టూ కంచే ఏర్పాటు చేయాలి

మునుగోడు, మేజర్‌న్యూస్ : ఉపాధి హామీ పథకం నిధుల క్రింద వేసిన నక్షా బాటకు రక్షణ కరువు అయిందని మండలంలోని చీకటిమామిడి గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పోలీస్ రక్షణ సహాయంతో తీసిన నక్ష బాటను కొంత మంది గ్రామస్తులు ట్రాక్టర్ తో దున్నుతూ,పోవడానికి వీలులేకుండా చేస్తున్నారని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.చీకటి మామిడి గ్రామ శివారు యందు 2017 సంవత్సరంలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద రైతుల కొరకు సర్వే నెంబరు 14 ప్రక్క నుండి మొదలు కొని కొంపల్లి గ్రామ శివారు వరకు నక్షా బాటను నిర్మించినారు. అట్టి బాటను చుట్టూ ప్రక్కన గల కొంత మంది రైతులు ఆక్రమించి ట్రాక్టరుతో దున్నినారని,అట్టి ఆక్రమణలను తొలగించి బాటను పునరుద్ధరణ చేయగలరని, ఇటీవల మండల ప్రజావాణిలో అర్జీ కూడా సమర్పించినారు.ఇట్టి విషయమై వెంటనే విచారణ జరిపి నివేదిక సమర్పించ వలసినదిగా మండల సర్వేయరును మునుగోడు తహసీల్దార్ కోరగా గత ఏప్రిల్ 20 2024న మండల సర్వేయర్ క్షేత్ర స్థాయిలో గ్రామ పంచాయతి సిబ్బంది, అర్జీదారులు, ప్రక్క పట్టాదారులు, యుక్తముగా సర్వే నెంబరు 14 పట్టా భూమి మరియు బాట ప్రదేశము పైకి వెళ్ళినారు. అక్కడ గ్రామ నక్షా సహాయముతో బాటను గుర్తించారు. సహాయ సంచాలకులు నల్లగొండ సర్వే ల్యాండ్ రికార్డు %టా.ణ% రికార్డు ప్రకారము 40 నుండి 50 లింకులు మెజర్ మెంట్ ఉన్నదని. మరియు ఇట్టి బాట గురించి, చీకటి మామిడి ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ నీ విచారించగా, ఉపాధి హామీ పథకము ప్రకారము 12 ఫీట్‌ల వెడల్పుతో బాట వేయనైనది అని తెలియజేసినారు. గ్రామ పంచాయతి సిబ్బంది కూడా 12 ఫిట్ల వెడల్పుతో బాట తీశారని తెలిపినారు. కాని ప్రస్తుతము ప్రదేశము పై ఉన్న బాటను కొలతలు వేయగా 9 ఫీట్ల వెడల్పు తో ఉన్నదని, ఇట్టి బాటకు ఇరువైపుల ఉన్న రైతులను (ప్రదేశము హాజరైన వారిని) విచారించగా కొంత మంది రైతులు ఆక్రమమించుకొని మిగతాది సేద్యములో ఉన్నారని తెలిపినారు. తహసీల్దార్ ఆదేశాల మేరకు మండల సర్వేయరు నివేదిక సమర్పిస్తూ 12 పిట్ల వెడల్పుతో తీసిన బాటను 9 ఫిట్ల వెడల్పుతో ఉన్నది, కాని మిగతా విస్తీర్ణమును కొంత మంది ఆక్రమించుకొని మిగతాది సేద్యము చేయుచున్న వారిపై తగు చర్య తీసుకోగలరని నివేదిక సమర్పించారు.ఇట్టి విషయము పై మండల తహశీల్దారు మునుగోడు స్టేషన్ హౌజ్ ఆఫీసర్‌కి లేఖ సమర్పిస్తూ నక్ష బాటను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకొండి అని లేఖ రాశారు. తీసుకున్న చర్యలపై నివేదిక ప్రతులను తహశీల్దారు మునుగోడు కార్యాలయమునకు సమర్పించగలరని కోరారు.తహసిల్దార్ లేఖను మండల స్టేషన్ హౌస్ అధికారి అమలు పరిచి నక్షా బాటను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ నిధులతో వేసిన నక్ష బాటను యదావిధిగా ఉండే విధంగా, అక్రమించకుండా చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.





# మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వస్తున్నారు

## సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : దేశంలో కలుషితమైన రాజకీయ పార్టీలు తమ స్వార్ధపు ప్రయోజనాల కోసం ప్రజలకు అనేక మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వస్తున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం పట్టణ పార్టీ 19వ మహాసభలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విష సంస్కృతి, మత విద్వేషాలను రెచ్చగొట్టి బడా కార్పొరేట్ శక్తులకు కొమ్ముకోస్తున్నారని అన్నారు. సిపిఎం నాయకులు ప్రజా ఉద్యమాలపై నిరంతరం ప్రజా వ్యతిరేక పోరాటాలు నిర్వహించాలన్నారు. ప్రపంచంలో అనేక దేశాలు కమ్యూనితో మార్క్సిజం వైపు చూస్తున్నాయన్నారు. దేశంలో మోడీ 11 ఏళ్ల పాలనలో పేద ప్రజల మీద తప్పులు మీద అప్పులు వేస్తున్నారని, రాష్ట్రాల హక్కులను కాలు రాసిన రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వారు గ్యారెంటీలను అమలు చేసే వరకు సిపిఎం పార్టీ ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తుందన్నారు. ఈనెల 29 సూర్యాపేటలో పార్టీ జిల్లా మహాసభల సందర్భంగా బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, నాగారపు పాండు, పారేపల్లి శేఖర్ రా వు, పల్లె వెంకట్ రెడ్డి, కందగట్ల అనంత ప్రకాష్, దుగ్గి బ్రహ్మం, భూక్య పాండు నాయక్, రేపాకుల మురళి, శీలం శ్రీను తుమ్మకొమ్మ యోనా, ఇందిరాల త్రివేణి, జక్కుల వెంకటేశ్వర్లు, పొసనబోయిన హుస్సేన్, పిట్టల వీరబాబు, యలక సోమయ్య గౌడ్ పాల్గొన్నారు.

# లక్ష్మీనర్సింహారెడ్డికి బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డు




మోత్కూర్, మేజర్‌న్యూస్ : మలేషియా లోని కౌలలంపూర్‌లో మలేషియా తెలంగాణ అసోసియేషన్ దశాబ్ది వేడుకలలో మదర్ డైరీ డైరెక్టర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రచ్చ లక్ష్మి నర్సింహారెడ్డికి బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డ్‌ను మలేషియా ప్రధాన మంత్రి సలహాదారుడు అంద చేసినట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిశోర్ కుమార్, బూడిద భిక్షమయ్య గౌడ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నర్సింహా రెడ్డి, గుజ్జ యుగెందర్ రావు, చింతల వెంకటేశ్వర్ రెడ్డి తో కలసి వేడుకలకు హాజరైనట్లు తెలిపారు.

# నిర్ణీత సమయంలో సర్వేను పూర్తి చేయాలి

## తహసిల్దార్ శ్రీనివాసరావు





నూతనకల్, మేజర్‌న్యూస్ : నిర్ణీత సమయంలో సర్వేను పూర్తి చేయాలని తహసిల్దార్ శ్రీనివాసరావు సర్వే ఎన్యుమరేటర్లకు సూచించారు. ఆదివారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో సామాజిక, ఆర్ధిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా నిర్వహిస్తున్న ఎన్యుమరేషన్ బ్లాక్ నెంబర్ 46,52లలో జరుగుతున్న సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్ణీత సమయంలో సర్వేను పూర్తి చేయాలని, అలాగే ఏ ఒక్క కుటుంబమును కూడా వదిలి వేయ కుండా పారదర్శకంగా సర్వేను పూర్తి చేయాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. అనంతరం ఎర్రప హాడ్‌లోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. నిర్ణీత తేమశాతం వచ్చేటట్లు ధాన్యాన్ని ఆరబెట్టాలని తెలిపారు. ఆరబెట్టిన తేమ శాతం కలిగిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సత్య వతి, ఎన్యుమరేటర్లు, కుటుంబ సభ్యులు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, రైతులు పాల్గొన్నారు.

# జగత్‌పల్లి వెళ్లే రోడ్డు ప్రక్కన ప్రమాదకరంగా ఉన్న బావిని పరిశీలించిన కలెక్టర్

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని జగత్ పల్లి గ్రామం వెళ్లే రోడ్డు మూలమలుపు వద్ద ప్రమాదకరంగా ఉన్న బావిని ఆదివారము యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. రోడ్డు పక్కన కనిపిం చకుండా చెట్ల మధ్యల బావి ప్రమాదకరంగా ఉండడం వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉండడం తో రైతుల విజ్ఞప్తి మేరకు వెంటనే ఆ చెట్లను తొలగించి రోడ్డు వెడల్పు చేయాలని పంచాయతీ రాజ్ అధికారులను ఆయన ఆదేశించారు. ఆయనతోపాటు తహసిల్దార్ మహేందర్ రెడ్డి, ఆర్ఐ వెంకట్ రెడ్డి, నోముల బసవ రెడ్డి, ఇట్టమోని మహేష్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



# ఇంటింటి సర్వే అడిషనల్ కలెక్టర్ పర్యవేక్షణ



హాలియా, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే పురపాలక సంఘం హాలియా దానిలో భాగంగా ఇంటి సర్వే పర్యవేక్షణ నిమిత్తము జిల్లా అడిషనల్ కలెక్టర్ జె. శ్రీనివాస్ ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, రామదుర్గా రెడ్డి, మున్సిపల్ మేనేజర్ అబ్దుల్ రషీద్, అనుముల మండల ఆర్.ఐతో పాల్గొని సర్వేను పర్యవేక్షించడం జరిగింది.

# స్వామివారిని దర్శించుకున్న మాజీ ఉపరాష్ట్రపతి సతీమణి

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సతీమణి ముప్పారపు ఉష వారికి భాస్కర రావు కార్యనిర్వహణధికారి దర్శనం, వేద పండితులచే వేద ఆశీర్వచనం ఏర్పాట్లు గావించి అనంతరము శ్రీ స్వామి వారి లడ్డు ప్రసాదం, స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.

